


# అడల్ట్స్ ఓన్లీ!

# ప్రేమికుడు

## -అగస్త్యప్రగడ హేమంత

మనోహర్!

పేరుకు తగ్గ రూపం!

సముద్రపు కెరటాల్లాంటి నొక్కుల జుట్టు, కోటేరుము క్కులాంటి చక్కటి మీసకట్టు, చిలిపితనాన్ని పట్టుదలనీ తనలో దాచుకునే కళ్లు, ఆరడుగుల అందగాడు.

పెదవి కదిపాడంటే అతని మాటల ధాటికి ఎంతటి వ్యక్త యినా సరే ముఖ్యంగా ఆడపిల్లలు అలా అతని వశం కావా ల్సిందే. నిజం చెప్పాలంటే ఆడపిల్లలంతా అతనంటే పడి చస్తారు. ఆ విధంగానే అతనికి దగ్గరైంది నందిత. ఆమె దృష్టిలో మగాడంటే ముమ్మాటికీ అతనే!

త్వరలో తండ్రితో చెప్పి అతన్ని తన స్వంతం చేసుకోవాలన్న ఆలోచనలో వుందామె. నందిత అంటే మనోహర్‌కి చెప్పలేనంత ఇష్టం.

ఎందుకంటే ఆమె అతని బాస్ కూతురు. ఆ బాస్ అలాంటిలాంటి వాడు కాదు. లక్షాధికారి. అందుకే నందితమీద అతనికి అంత ఇంట్రెస్టు.

ఆ మాటకొస్తే ఆస్తి, అంతస్తు ఉన్నా లేకపోయినా ఆడపిల్ల అయితే చాలు వాళ్లని చాలా స్పెషల్‌గా ట్రీట్ చేస్తుంటాడతను.

తను మగాడు కనుక ఎంతమంది ఆడవాళ్లతో ఎన్ని కాంటాక్ట్స్ పెట్టుకున్నా ఫర్వాలేదన్నది అతని నిశ్చితాభి ప్రాయం. ఆచరణ కూడా. మరోలా ఒక్క మాటలో చెప్పాలంటే మనోహర్ స్త్రీ లోలుడు.

నిముషానికొక సిగరెట్, రోజుకొక స్త్రీ అతని సిద్ధాంతం.

అతనిలో వున్న ఆ అహంకారానికి, వ్యసనా నికి ఫలితమే మల్లిక గర్భవతి కావడం.

ఇదివరకు అతనుండే ఇంట్లో పక్క పోర్షన్‌లో వుంటుంది.

ఆమె ఎంతటి అందగత్తో అంతటి అమాయ కురాలు.

అదే మనోహర్‌కి ప్లస్‌పాయింట్ అయింది. అందుకే తన అందంతో ఆకర్షించాడు. మంచి తనం నటిస్తూ ఆమెని వల్లో వేసుకున్నాడు.

తీరా గుమ్మంవరకూ వచ్చాక ఆమెపట్ల నిర్లక్ష్యం ప్రదర్శించాడు.

సరిగ్గా అప్పుడే అతనిపట్ల ఆమెకున్న ఆరా ధన రెట్టింపయింది.

అదను చూసి అప్పుడు పట్టు సడలించాడు మనోహర్.

వియోగం తరువాత కలయిక ఆమెకి చాలా మధురంగా అనిపించింది.

ఆ సమయంలోనే చెప్పాల్సిన నాలుగు మాటలు చెప్పి ఆమెని తన కౌగిట్లోకి లాక్కు న్నాడు. ఆ తరువాత తనివితీరా అనుభవించాడు.

అతని అవసరం తీరింది. అందకే మల్లిక పెళ్లి మాట ఎత్తగానే గప్‌చిప్‌గా అడ్రస్ మార్చేసి మొహం చాటేశాడు.

ఆ తరువాత మల్లిక గురించి అతను ఎప్పుడూ ఆలోచించలేదు.

రీసెంట్‌గా ఎదురింటి రాణి అతన్ని కవ్వించడం ప్రారంభించింది.

అటు నందితని కలుసుకుంటూనే ఇటు రాణిని వెంటేసుకుని తిరగడం ప్రారంభిం చాడు.

అయితే నందిత విషయం రాణికిగానీ, రాణి విషయం నందితకిగానీ తెలియ కుండా చాలా జాగ్ర త్తలు తీసుకున్నాడు.

రోజులు గడిచి పోతున్నాయి.

ఆ రోజు ఆది వారం కావడంతో నందితని పార్క్‌లో కలుసుకున్నాడు మనోహర్.

మగాడిని రెచ్చగొట్టే ఆమె అందాన్ని చూస్తూ దూరంగా కూర్చోవడం అతనివల్ల కాలేదు.



అక్కడికక్కడే ఆమెని ఏదో ఒకటి చేసె

య్యాలన్నంత ఆవేశంగా ఉందతనికి.

కానీ ఏకాంతంలో పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తే నందిత ఊరుకోదు. అందుకే తనని తాను కంట్రోల్ చేసుకుంటున్నాడు.

నిజానికి లక్షాధికారికి అల్లుడైపోవాలన్న ఆశే అతన్ని ఆపి వుంచుతోంది. అలా ఓ గంట గడిచింది.

''సరే... ఇక నేను వెళతాను'' అంటూ లేచింది నందిత.

''అప్పుడేనా?'' ఆమె వియోగాన్ని తట్టుకోలేనట్టుగా అభినయించాడతను.

''తప్పదు డియర్. అయినా మళ్లీ కలుస్తాంగా'' నిజంగానే బాధపడిపోతూ, ఆ బాధలోనే అతన్ని ఓదారుస్తూ అందామె.

''నిజమే! రేపు మళ్లీ కలుస్తాంగా'' అంతలోనే సంతోషపడిపోతూ అన్నాడు. అతని మాటలకు ఆమె ముఖం చిన్నబోయింది.

''సారీ మనూ! రేపు నేనూ మా డాడీ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి వెళ్లాలి. రేపు నేను రావడం కుదరదు'' నొచ్చుకుంటున్నట్లుగా అంది.

''పోన్లే డియర్. మరోసారి వెళదాం. ఈసారికి మానెయ్యొచ్చుగా?''

''ఊహూ తప్పదు. వెళ్లాలి''

''సర్లే వెళ్లు మరి. ఏం చేస్తాం. ఈ ఒక్కరోజుకీ ఎలాగో అలాగ విరహాన్ని అనుభవిస్తాను'' విషాదంగా అన్నాడు.

అతని ముఖం చూసి పక్కున నవ్వేసింది నందిత. తనూ ఆమె నవ్వులో శృతి కలిపాడు.

ఆ తర్వాత అతన్ని వదల్లేక వదల్లేక వెళ్లిందామె.

అతనా నిముషంలో ఆమెకంటే ఎక్కువ బాధపడిపోతున్నట్లుగా నటించేశాడు.

మరో వారం గడిచిపోయింది.

ఈవారం రోజుల్లోనూ నందిత మనోహర్‌ని కలవలేదు.

కనీసం అతనికి ఫోన్ అయినా చేయలేదు.

ఎప్పుడెప్పుడు నందితతో నిశ్చితార్థం ఏర్పాట్లు చేసుకుందామా అన్న కంగారులో వున్న అతనికి ఆమె రాకపోవడం ఆశాభంగమయింది.

అసలే ఆమె అతని పాలిట బంగారు గుడ్లు పెట్టే బాతు. ఏమైందో ఏవిటో అనుకుంటూ ఆత్రంగా ఆమె ఇంటికి వెళ్లాడు.


మనోహర్ వెళ్లేసరికి నందిత ఇంట్లోనే ఉంది.

అతన్ని చూడగానే లేచి ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానించింది. కుషన్ ఛైర్లో కూర్చోబెట్టింది. కూల్ డ్రింక్ ఇచ్చింది.

''ఇన్నాళ్లూ ఏమైపోయావ్?'' కూల్‌డ్రింక్ తాగుతూ విరహాన్ని అభినయించాడతను.

''పెళ్లిచూపులకెళ్లాను'' ఠక్కున చెప్పిందామె.

''వ్వాట్?'' అదిరిపడ్డాడతను.




**A కార్టూన్**

''ఎస్'' తాపీగా చెప్పింది.

''మరి... మరి నేనేమైపోవాలి?'' కోపంగా అడిగాడు.

''ఐ డోంట్ నో'' నిర్లక్ష్యంగా అందామె.

''నందూ! ఇది చాలా అన్యాయం'' ఆవేశంగా అనబోయాడు.

''సారీ డియర్. డాడీ చెప్పింది చేయడమే నా వంతు. అయినా నీకు నేను ఒక్కదాన్నే ఉన్నానన్న నమ్మకం ఏమిటి? మొన్న ఎవరో అమ్మాయితో నువ్వు స్కూటర్‌మీద వెడుతుంటే డాడీ చూశారుట'' చురుగ్గా పరిశీలనగా చూస్తూ అంది.

''అదా... వయసులో వున్న చెల్లెల్ని తీసుకెళ్లినా...''

''పెడర్థాలు తీస్తుంది పాడులోకం అనకు. ఎందుకంటే ఏ అన్నగారూ చెల్లెలి పెదవులమీద గాఢంగా ముద్దు పెట్టలేడు కనుక. చెల్లెలికి ఐస్‌క్రీంని రొమాంటిక్‌గా ఏ అన్నగారూ తినిపించలేడు కనుక'' ఆమె కూల్‌గా చెబుతుంటే...

తనూ రాణీ కలిసి తిరగడం నందిత తండ్రి కళ్లల్లో పడిందని అతనికి వెంటనే అర్థమైపోయింది.

''మల్లిక నీకు తెలుసనుకుంటాను. ఆమె నా ఫ్రెండ్. ఆరోజు మేం ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు కలిసింది. నిండు గర్భిణి. పెళ్లి కాకుండానే తల్లి కాబోతోందని తెలిసి ఇంట్లోవాళ్లు బయటకి పొమ్మంటే... నడిరోడ్డుమీద నిస్సహాయంగా నిలబడిపోయిన అభాగ్యురాలు. కేవలం నీ మూలంగానే అలా అయింది''

ఆమె చెప్తుంటే కాళ్లక్రింద నేల కదిలినట్టయింది.

''చూడూ! ఒడ్డూ పొడుగూ ఉండగానే సరిపోదు. అందుకు తగ్గ మనసు కూడా ఉండాలి. అందంగా వుండగానే సరికాదు, మంచి ప్రవర్తన కూడా ఉండాలి. అప్పుడే ఆ వ్యక్తికి ఫుల్ పర్సనాలిటీ వున్నట్టు. నీకు మనసు లేదు. మంచితనంలేదు. అంచేత నువ్వు నాకొద్దు. ప్లీజ్ గెటౌట్'' ఆమె ఆవేశంగా అరుస్తుంటే అవమానంతో అతని తల ఒరిగిపోయింది.

నిజం బయటపడడంతో లక్షాధికారికి అల్లుడవ్వాలన్న అతని గాజు మేడ భళ్ళున పగిలిపోయింది.

మారు మాట్లాడకుండా తలొంచుకుని బయటకి నడిచాడు.

★


**ఏకాంతంలో పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తే నందిత ఊరుకోదు. అందుకే తనని తాను కంట్రోల్ చేసుకుంటున్నాడు. నిజానికి లక్షాధికారికి అల్లుడైపోవాలన్న ఆశే అతన్ని ఆపి వుంచుతోంది. అలా ఓ గంట గడిచింది.**


## A జోక్స్

### అనుమానం!

''కండోమ్సా! ఎందుకూ? నాకెలాంటి రోగాలూ లేవు. నేనెలాంటి చెడు తిరుగుళ్లూ తిరగలేదు తెల్సా?'' శోభనం గదిలో అన్నాడు భర్త.

''ఆ సంగతి నాకు తెలుసండీ! కానీ మా బావకు అలాంటివి వున్నాయేమోనని అనుమానంగా వుందండీ'' చెప్పింది భార్యా.

**-మహ్మద్ అన్వర్ పాషా** (నాగర్ కర్నూల్)

### నిద్రపోయినా...

''కాళ్లూ చేతులూ తెగ లాగేస్తున్నాయి. ఒళ్లంతా నొప్పులుగా వుంది'' అన్నాడు వెంగళ్రావు.

''నిన్న రాత్రి మీ శోభనం కదా అలాగే వుంటుంది'' చెప్పాడు షణ్ముగం.

''అరె. నా దారిన నేను మంచం మీద నిద్రపోయినా పెళ్లయితే ఒళ్లు నొప్పులొస్తాయన్నమాట'' వెర్రిగా అన్నాడు వెంగళ్రావు.

**-ప్రతాప వెంకట సుబ్బారాయుడు** (జెజె నగర్)

### మాట

''కావాలంటే రేపు రాత్రికి నీ రూమ్‌కి వస్తాను ఈ రోజు మాత్రం కుదరదు గోపీ'' చెప్పింది భామ.

''ఏం ఎందుకని?'' అడిగాడు గోపి.

''ఈ రోజు రాజుకు మాటిచ్చానులే''

**-శ్రీనివాస్ వల్లాల** (విరలాపురం)